...అయ్యో! నేనీపాడెప్పుడిలో, అంతామరచే పోతున్నాను సుమండీ, పమ్మయ్యా! ఇప్పుడు గుర్తొచ్చింది.... ఇందాకే-మన శాంతి నగర్ దగ్గర్లోనే సవర్ల మెంటువారు కొన్నివేల క్వార్టర్సు కట్టబోతున్నారని చెప్పానుకదూ..... అవే కాక ఇంకా రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య టైగ్లాప్రాక్టరీ ఒకటి కట్టబోతున్నారు.....



ఎ ఫ్రెండ్ ఇన్ నీడ్...!

'ఓరేయ్! ఫలానా సినిమా కేసెట్ నీ దగ్గర ఉందటగా!' అడిగాను ఫ్రెండ్ అనంత్‌ని. అనంత్ వీడియో లైబ్రరీ నడుపుతున్నాడు. డ్రాయరు సొరుగులో దాచిన కేసెట్ ఇస్తూ 'జాగ్రత్తగురూ!' అన్నాడు నాతో. అలా ఎందుకు చెప్పాడో నాకు తెలుసు. నేను తల వూపి బేగ్‌లో కేసెట్ పట్టుకుని ఇంటికి వస్తూ మా మిత్రత్రయంలో మరొకడైన ఆదివిష్ణుని కలిశాను. కేసెట్ ఈరోజుకి తనకిమ్మని పట్టుపట్టాడు. నాకు కావలసినదదే! కేసెట్ ఇచ్చి నాలుగుసార్లు జాగ్రత్తలు చెప్పి మరీ వచ్చాను.

ఆ సాయంత్రం ఆదివిష్ణు ఇంటిపై ఏంటీ వీడియో స్క్వాడ్ దాడిచేశారు. మెసేజ్ ఇచ్చిన నాపేరు గుప్తంగా ఉంచబడింది. అనంత్ ఆదివిష్ణులు పేపరుకెక్కారు. వాళ్ళ సంగతి నాకెందుకు? నాకు అందిన పాతికవేలు తీసుకెళ్ళి వాసవికి ఇచ్చి వచ్చాను.

వాసవి మా చిన్నప్పటి మాస్టారి కూతురే కాదు మా మిత్రత్రయంతోటే చదువుకుంది. మాస్టారు పోయి చాలాకాలం అయింది. ఆర్టీసీలో వాసవికి ఇంటర్వ్యూ వచ్చింది ఆ పోస్టుకి బేరం ముప్పైవేలదాకా ఉందని నాకు తెలుసు.

మాస్టారిమీద అభిమానంతో సహాయపడతాడేమోనని అనంత్‌ని అడిగి చూశాను. వాళ్ళ నాన్నగారి వలన ఆమెకీ ఉద్యోగం వస్తుందని నాకు తెలుసు. వాడు ప్రస్తుత ఉద్యోగాల పరిస్థితి గురించి లెక్చరిచ్చి కనీసం ఇరవై వేలు ఇస్తే వాళ్ళ నాన్నగారి చేత ఒప్పించగలనని అన్నాడు అనంత్.

పోనీలే అని ఆదివిష్ణుని అప్పుగా అడిగాను. వాడు వడ్డీ వ్యాపారం చేస్తాడని నాకు తెలుసు. హామీగా నేనుంటానన్నాను. వడ్డీ బాధ్యతనికూడా నేనే తీసుకుంటానన్నాను. బంగారంగాని, భూమిగాని హామీగా ఇస్తే తాను వేరొకరివద్ద ఇప్పించగలనని తన దగ్గర డబ్బులేదని అన్నాడు. పోనీ కొంతైనా ఇస్తే మిగతాది వేరేచోట ప్రయత్నిద్దామనుకుంటే మాటికి నెలకు ఐదు రూపాయలు వడ్డీకి ఎవరి దగ్గరో ఇప్పించగలడట. మధ్యతరగతి కుటుంబీకుడ్ని నేను అంత వడ్డీని కట్టలేను. స్నేహంకోసం ప్రాణం ఇస్తామని పదేపదే ఉపన్యాసాలిచ్చిన మిత్రులిద్దరినీ చూసి ఒళ్ళు మండిపోయింది. చివరికి ఆలోచించి కేసెట్‌తో వాసవి అవసరాన్ని తీర్చాను.

ఇద్దరు స్నేహితులని కొట్టి ఒక స్నేహితురాలికి హెల్ప్ చేశాను. స్నేహధర్మంగా నాది తప్పే! కాని వేరే మార్గంలేదు నాకు. వాసవికి అపాయింట్‌మెంట్ ఆర్డరు వచ్చాకా వాసవి, నేను థాంక్స్ చెప్పాము అనంత్‌కి. వాడువచ్చి 'ఎ ఫ్రెండ్ ఇన్ నీడ్ ఈజ్ ఏ ఫ్రెండ్ ఇన్‌డీడ్' అన్నాడు.

—డి.వి.వి.సత్యనారాయణ

రక్షణ

"ఓసి ని జిమ్మడ! నీకేం పోయేకాలమే నా బండిమీద నీళ్ళు పోశావు?" అంటు అరుస్తున్న వీరమ్మ కేకలతో నాకు మెలకువ వచ్చింది. ఇదే వీరమ్మ రెండేళ్ళక్రిందట, మా బ్యాంక్‌కి వచ్చి నా కాళ్ళావేళ్ళాపడి ప్రాధేయపడితే, నిజంగా దీనురాలు, డబ్బు అవసరంగల మనిషని జాలిపడి లోన్ గ్రాంట్ చేసి, ఆ డబ్బుతో ఒక విస్త్రీ పెట్టె, నాలుగు చక్రాల సైకిలు బండికొనిచ్చి, నిలువ నీడలేదు బాబో! అని గొడవచేస్తే మా మామిడి చెట్టు క్రింద వుండమన్నాను. రిటైరయ్యేముందొక మంచిపని చేశాను. అన్న తృప్తి కలిగింది నాకు.

కానీ రాను రాను వీరమ్మ వ్యవహారం తలనెప్పిగా తయారయింది. ఎవ్వరితోపడదు. అందరితో దెబ్బలాటలే.

అందరితో మంచిగా వుండు. పాడిస్త్రీ మీదనే జరుగుబాటు బాగానే గడిచి పోతోంది కదా! నీ పెద్ద కూతుర్ని నాలుగిళ్ళలో పనికిపెట్టు. "అని నేను ఎన్నోసార్లు చెప్పాను. వినిపించుకోదు. ఎదురింటి వాళ్ళతో ఎప్పుడు తగాదానే, వాళ్ళ మల్లె పువ్వులు కోస్తుందిట. ములగ కాయలు, మామిడికాయలు కోసేస్తుందట. ఇవన్నీ చాలవన్నట్లు ఎదురింటి ముందు వీధి పంపువేశారు. ఇహ వీరమ్మ మకాం అక్కడే పెట్టింది. బట్టలుతకటం, గిన్నెలు తోమటం, ఎముకలు, బొమికలు అన్నీ అక్కడే పడవెయ్యటం, పంపుదగ్గరే పిల్లల మల మూత్రాల విసర్జన, స్నానాలు అన్నీ అక్కడే. చూడటానికి చాలా అసహ్యంగా తయారు చేస్తోంది. వాళ్ళు చాలాసార్లు చెప్పారు. బెదిరించారు. విసుగెత్తి పోలీస్ రిపోర్టిచ్చారుట. "బాబో నా మీద రిపోర్టిచ్చారుట." నేనేమి జేతును నాయనో! అంటూ లబలబలాడుతు నా దగ్గర కొచ్చింది. సరిగ్గా అప్పుడే నేను గుడివాడలో పెళ్ళికని వెళ్ళటానికి ఆటో ఎక్కాను. ఏం భయంలేదులే! నేను వచ్చిన తరువాత కనుక్కుంటాను" అని చెప్పి స్టేషన్‌కి వెళ్ళిపోయాను.

నేను మళ్ళీ వచ్చేసరికి వారం పట్టింది. ఇంటికి వస్తూనే వీరమ్మేదర్రా! అనడిగాను "దానికేం బాబూ! పోయిగావుంది. పంపుదగ్గర నానా గలీజు చేస్తోందని పోలీస్ రిపోర్టిస్తే, వాళ్ళు అర్ధరాత్రప్పుడొచ్చి, దాన్ని జీపెక్కించుకుని తెల్లారేసరికి దింపి పోయారు. పైగా నీకేం భయం లేదు. నువ్విక్కడే వుండు. అని చెప్పారు. ఇప్పుడది ఇస్త్రీకూడా చెయ్యటంలేదు. మహారాణిలా బ్రతుకుతోంది." అని చెప్పకొచ్చాడు మా కారు డ్రైవర్.

—ఎమ్.ఎల్.ఎస్.మణి